بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 09.09.2022 (Telugu)**

# హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు జీవిత చరిత్ర సంఘటనలు, సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 09.09.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) జీవిత చరిత్రలోని కొన్ని సంఘటనలను ప్రస్తావించెదను. హజ్రత్ అబూబక్ర్ (రజి) మరణ సమయము ఆసన్నమైనప్పుడు వారు (రజి) హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి)ను పిలిపించి ఇట్లనిరి. నాకు ఉమర్ (రజి) గురించి తెలపుము. వారిట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారి! అల్లాహ్ ప్రమాణముగా! మీ అభిప్రాయము కంటే కూడ వారు ఉత్తములు. కాని వారి స్వభావములో కొంత కఠినత్వమున్నది. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లనిరి. వారు నాలో మెత్తదనమును చూసినందులకే వారిలో కఠనత్వము గలదు. వారికి నాయకత్వము అప్పగించినచో వారిలో వున్న చాలా విషయములను వారు విడిచిపెట్టెదరు. అనంతరం వారు (రజి) హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి)ను పిలిపించిరి. వారితో కూడ హజ్రత్ ఉమర్ (రజి) గురించి అడిగిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇట్లనిరి. వారి అంతరము వారి బాహ్యము కంటే మెరుగైనది. వారంతటి వారు మాలో ఎవ్వరు లేరు. బదులుగా హజ్రత్ అబూబకర్ (రజి) ఇరువురితో ఇట్లనిరి. నేను మీతో మాట్లాడిన విషయమును మరెవరితో చెప్పకండి. నేను ఉమర్ (రజి) పక్కకు పెట్టినచో ఉస్మాన్ తప్ప మరెవరు నాకు కనిపించడం లేదు. మీ విషయములలో వారు ఎలాంటి తగ్గుదల చేయకుండా వారికి అధికారముండును. ఇక నేను మీ పనులతో విముక్తి పొంది, మీ మాజీలలో చేరాలని ఆశిస్తున్నాను.

హజ్రత్ ఉమర్ (రజి) ను ఖలీఫాగా నియమించడం గురించి హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి) భయాందోళనల గురించి హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. నువ్వు నన్ను అల్లాహ్‌తో భయపెడుతున్నావా? నేను నా పోషకుడైన అల్లాహ్‌తో కలిసినప్పుడు అతడు నన్ను అడిగినచో నేను మీలోని ఉత్తమ బంధువులలో ఒకనిని ఖలీఫాగా నియమించానని నేను సమాధానమిత్తును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ఉపదేశించారు. జాతి ఎన్నికల ద్వారా ఖలీఫా ఎన్నుకోబడునని చెప్పబడినచో హజ్రత్ ఉమర్ (రజి)ను హజ్రత్ అబూబకర్ (రజి) ఎందుకు నియమించారు? దీని సమాధానమేమనగా వారు (రజి) ఉత్తగనే నియమించ లేదు. వాస్తవానికి మొదట అనుచరులతో వారు సలహా తీసుకున్నట్లు రుజువైనది. అనంతరం వారు (రజి) మస్జిద్‌నకు చేరుకొని ఇట్లన్నారు. ఓ ప్రజలారా! నేను అనుచరులతో సలహాలు తీసుకున్న తర్వాత నా తర్వాత ఖలీఫాగా ఉమర్ (రజి) ను ఇష్టపడ్డాను. మీకు కూడ వారి ఖిలాఫత్ ఆమోదితమేనా? ఇందుకు ప్రజలందరు తమ ఇష్టమును ప్రకటించారు. ఇది కూడ ఒక రకంగా ఎన్నికలే అనబడును. కాని ఇచట గల వ్యత్యాసమేమనగా ఇతర

ఖలీఫాలు ఖలీఫా అస్తమించిన తర్వాత ఎన్నుకోబడతారు. కాని హజ్రత్ ఉమర్ (రజి) మాత్రం హజ్రత్ అబూబకర్ (రజి) జీవించి వుండగానే ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు.

హజ్రత్ అబూబకర్ (రజి) అనారోగ్యము, మరణము ప్రస్తావనలో భాగంగా తబ్రీ చరిత్ర పుస్తకములో ఇట్లు గలదు. వారి అనారోగ్యమునకు గల కారణమేమనగా 7 జమాదివుల్ ఆఖిర్ సోమవారము రోజున వారు (రజి) స్నానము చేసిరి. ఆ రోజు చలి తీవ్రంగా వున్నందున వారికి జ్వరము విచ్చనది. అది 15 రోజుల వరకు కొనసాగినది. హజ్రత్ ఉమర్ (రజి)ను నమాజ్ చదివించాలని వారు (రజి) ఆదేశించారు. ప్రజలు పరామర్శించుటకు వస్తూ పోయిరి. తుదకు వారు (రజి) నమాజ్ కొరకు కూడ బయటికి రాలేక పోయారు. ఇలా ప్రతి రోజు వారి అరోగ్యము క్షీణిస్తు పోయినది. ఆ కాలములో వారు (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బహుకరించిన గృహములో నివాసముండిరి.(ఈ గృహము హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇంటి ముందున్నది.) అనారోగ్యము కాలములో అధికంగా హజ్రత్ ఉస్మాన్ (రజి) వారికి సేవలందించిరి. వైద్యుణ్ణి పిలిపించుకున్నచో బాగుండునని ఒకరు వేడుకోగా వారు (రజి) ఇట్లనిరి. అతడు నన్ను పరీక్షించాడు. అతడు మీతో ఏమన్నాడు? అని ప్రజలు అడిగిరి. ఇట్లనిరి. إِنِّيْ أَفْعَلُ مَا أَشَاءُ అనగా నేను కోరునది చేస్తానని అతడు చెప్పాడని బదులిచ్చిరి. దీని అర్థమేమనగా నన్ను అల్లాహ్ తఆలా తన వద్దకు పిలవదలచినాడు. కావున ఇక ఎలాంటి వైద్యుని అవసరం లేదు.

వారు మంగళవారము సాయంత్రము 22 జమాదివుల్ ఆఖిర్ 13 హిజ్రి తేదీన 63 సం॥ల వయసులో అస్తమించారు. వారి ఖిలాఫత్ కాలము 2 సం॥లు 3 నెలల 10 రోజులు. వారి నోట వెలువడిన చివరి పదములు ఇట్లు గలవు. تَوَفَّنِيْ مُسْلِمًا وَّ اَلْحِقْنِيْ بِالصّٰلِحِيْنَ (యూసుఫ్:102) అవి పవిత్ర ఖుర్ఆన్ పవిత్ర సూక్తిలోనివి. అనగా విధేయులలో వున్న స్థితిలో నాకు మరణమివ్వుము. నన్ను సత్యమూర్తుల జాబితాలో చేర్చుము. వారి ఉంగురముపై نِعْمَ الْقَادِرُ اللّٰهُ అనగా అల్లాహ్ ఎంతో గొప్ప శక్తులు గలవాడు. అనే పదములు చెక్కి వుండెను.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. నన్ను సమాధి చేసిన తర్వాత ఏదేని వస్తువు మిగిలి వున్నదా అని పరిశీలించుము. ఏదైనా లభించినచో దానిని కూడ ఉమర్ (రజి)కు పంపించండి. శవ వస్త్రముల గురించి ఇట్లనిరి. ఇప్పుడు నేను ధరించిన ఈ దుస్తులనే ఉతికి ఇతర దుస్తులతో కలిపి శవ వస్త్రములు తొడిగించండి. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. ఇవి పాత దుస్తులు. శవ వస్త్రముల కొరకు క్రొత్త దుస్తులు ఉపయోగించవలెను. ఇట్లు బదులిచ్చిరి. నూతన దుస్తులకు మృతుల కంటే ఎక్కువ జీవితులు అర్హులు.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. వారు (రజి) ఇట్లు మరణశాసనము చేసిరి. వారి సతీమణి హజ్రత్ అస్మా బిన్తె ఉమైస్ (రజి) తనకు స్నానము చేయించవలెను. హజ్రత్ అబూబకర్ (రజి) సుపుత్రుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ (రజి) వారికి సహకరించిరి. వారి శవ వస్త్రము రెండు వస్త్రములలో వుండెను. వాటిలోని ఒకటి స్నానము చేయించుటకు ఉపయోగించబడెను. మూడు వస్త్రములలో సమాధి చేయబడిరని కూడ కథనములు గలవు. అనంతరం వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మంచంపై పడుకో బెట్టపడిరి. (ఈ మంచంపై హజ్రత్ ఆయిషా (రజి) పరుండేవారు) ఇదే మంచంపై వారి జనాజ చదివించబడెను. హజ్రత్ ఉమర్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి, మెంబర్ మధ్యలో వారి జనాజ ప్రార్థన చదివించిరి. రాత్రి పూట ఇదే గదిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కన సమాధి చేయబడిరి. వారి తల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భుజము లకు సమానంగా పెట్టబడెను. సమాధి చేయబడుతున్నప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి), హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి), హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ (రజి), హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూబకర్ (రజి) గారలు హజ్రత్ అబూబకర్ (రజి) సమాధిలో దిగి సమాధి చేశారు.

వారికి నలుగురు భార్యలు. (1) ఖుతైల బిన్తె అబ్దుల్ ఉజ్జా (వీరి ద్వారా హజ్రత్ అబ్దుల్లాహ్

(రజి), హజ్రత్ అస్మా (రజి) జన్మించిరి.) (2) హజ్రత్ ఉమ్మె రూమాన్ బిన్తె ఆమిర్ (వీరి ద్వారా హజ్రత్ అబ్దుర్రహ్మాన్, హజ్రత్ ఆయిషా (రజి) జన్మించారు) (3) హజ్రత్ అస్మా బిన్తె ఉమైస్ (వీరి ద్వారా ముహమ్మద్ బిన్ అబూబకర్ (రజి) జన్మించారు) (4) హజ్రత్ హబీబ బిన్తె ఖారిజ (రజి) (వీరి ద్వారా హజ్రత్ ఉమ్మె కల్సూమ్, హజ్రత్ అబూబకర్ (రజి) అస్తమించిన తర్వాత జన్మించారు).

వారికి ఏదైనా సమస్య ఎదురైనప్పుడు లేదా మంచి సలహాలు ఇవ్వగల వ్యక్తుల అభిప్రాయము అవసరమున్నప్పుడు ముహాజిర్లలోని కొందరు ప్రముఖ అనుచరులను పిలిచేవారు. కొన్ని సార్లు ఎక్కువ సంఖ్యలో ముహాజిర్లు, అన్సార్‌ను ప్రోగు చేసేవారు. వారు (రజి) పెద్ద అనుచరుల సలహాతో బైతుల్ మాల్ పేరున ఒక గృహమును కేటాయించిరి. వారు (రజి) ఖలీఫాగా ఎన్నికైనప్పుడు వారి కుటుంబ అవసరాల నిమిత్తం వేతనం బైతుల్ మాల్ నుండి ఇవ్వబడెను. (సంవత్సరానికి మూడు వేల దిర్‌హమ్‌లు లేదా మొత్తం ఖిలాఫత్ కాలములో ఆరు వేల దిర్‌హమ్‌లు). పౌరుల ద్వారా వ్యక్తిగత అవసరాల కొరకు వేతనం కేటాయించబడిన మొదటి పాలకులు. చరిత్ర పుస్తకములలో ఏకగ్రీవంగా ఇట్లు తెలుపబడెను. వారు తమ, తమ కుటుంబ అవసరాలను పూర్తి చేసుకోవడం కొరకు వేతనం తీసుకున్నారు. కాని మృతి చెందక ముందు ఆయా నగదును మొత్తం తిరిగిచ్చేసిరి. సాధారణ ప్రజల సౌకర్యము కొరకు న్యాయ విభాగము (ఖజా)ను, సమస్యల పరిష్కారము కొరకు (ఇఫ్తా)ను స్థాపించిరి. వారి ఖిలాఫత్ కాలములో దీవాన్ వ్యవస్థ మొదలు కాలేదు. కాని ప్రభుత్వ ఆదేశములు, ఒప్పందములను వ్రాయుటకు, ఇతర లిఖిత పూర్వక కార్యక్రమాల కొరకు కొందరు ముఖ్యమైన వ్యక్తులు నియమించబడి వుండిరి.

హజ్రత్ అబూబకర్ (రజి) హయాంలో ప్రభుత్వ పరంగా ఎలాంటి సైనిక వ్యవస్థ లేకుండెను. జిహాద్ సమయమున ప్రతి ముస్లిం సైనికునిగా మారేవాడు. సైన్యమును తెగల రూపంలో క్రమబద్దీకరించేవారు. ప్రతి తెగకు విడి విడిగా సైన్యాధికారి వుండేది. వారందరిపై పెద్ద సైన్యాధికారి నియమించబడేది. దీనిని వారే ప్రారంభించిరి. యుద్ధమునకు వెళ్లే సైనికులు, కమాండర్లకు వారు సూచనలు కూడ చేసేవారు. ఇదే తరుణంలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహ్ ఉసామా సైన్యమును ద్దేశించి వారు (రజి) చేసిన వివేకవంతమైన ఉపదేశములను ప్రస్తావించారు. ఇంకా హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ (రజి) ను సిరియా యుద్ధము కొరకు పంపుతున్నప్పుడు కూడ మరికొన్ని గొప్ప సూచనలను గుర్తు చేయించారు. వాటిని నేను ఇంతకు ముందు ఒక ఖుత్బాలో ప్రస్తావించాను. కొన్ని ముఖ్యమైన సూచనల సారాంశము మరల ప్రస్తావించెదను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇవి చాలా ముఖ్యమైనవి. ప్రతి పదవిదారుడు గుర్తుంచుకోదగ్గవి. వీటి వలన పనులలో శుభము కలుగును.

వారు (రజి) ఇట్లనిరి. దైవ భీతిని తప్పక పాటించుము. అల్లాహ్ నీ బాహ్యమును చూసినట్లే నీ అంతరమును కూడ చూస్తాడు. తన సత్కర్మల ద్వారా అల్లాహ్ సామీప్యమును అందరికంటే ఎక్కువ పొందినవాడే అల్లాహ్‌కు అందరికంటే ఎక్కువ సమీపుడు. మూర్ఖత్వము, అసూయతో దూరముండుము. అల్లాహ్‌కు ఈ విషయములు అసలే ఇష్టము లేవు. ఇంకా ఇట్లనిరి. నువ్వు నీ సైన్యముతో మంచిగా వ్యవహరించుము. వారికి సూచనలు చేసినప్పుడు సంక్షిప్తంగా చేయుము. ఎందుకనగా సుదీర్ఘ సంభాషణ వలన చాలా ఎక్కువ మాటలు మరచిపోతారు. నువ్వు నీ మనసును సన్మార్గములో పెట్టుకొనుము. తద్వారా ప్రజలు కూడ మీతో మంచిగా వ్యవహరిస్తారు. నమాజులను నిర్ణీత సమయములలో సలుపుము. రుకూలు, సజ్దాలు పూర్తిగా నిదానంగా చేయుము. ఇంకా ఇట్లనిరి. శత్రువుల దూతలు మీ వద్దకు వచ్చినప్పుడు వారిని గౌరవించండి. వారిని చాలా తక్కువ తమ వద్ద వుంచుకోండి. వారికి తమ పనుల గురించి తెలియజేయకుము. తమ వారిని వారితో మాట్లాడనివ్వకుము. ఎవరితోనైనా సలహా తీసుకున్నప్పుడు విషయమును పూర్తిగా చెప్పుము. సలహా తీసుకుంటున్న వ్యక్తితో ఏ విషయమును దాచి పెట్టకుము. లేనిచో నీ వల్లనే నీకు నష్టము వాటిల్లును. ఇట్లనిరి. రాత్రి పూట తమ మిత్రులతో మాట్లాడుము. సాయంత్రము వారిలో కూర్చున్నప్పుడు ప్రత్యేక వ్యక్తులను ఎన్నుకొనుము. తద్వారా మీకు సమాచారము

అందును. తరచుగా ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా సైనికుల స్థావరాలను పరిశీలించుము, పర్యవేక్షణ చాలా తప్పనిసరి. తన రక్షణలో నిర్లక్ష్యముతో వున్న వారిని గట్టిగా మందలించుము. ఇంకా ఇట్లనిరి. శిక్షించుటలో తొందరపాటుకు పాల్పడకుము. అలాగని పూర్తిగా విస్మరించకూడదు కూడ. తమ సైన్యముతో నిర్లక్ష్యముగా వుండకుము. అనుక్షణం శోధించకూడదు, ప్రజల వెనుకాల తిరగకూడదు. ఎందుకనగా ఇలా వారికి అవమానము జరుగును. వారి రహస్యములు మీకు తెలిసినచో మరెవరికి చెప్పకుము. పనికిమాలిన వారి ప్రక్కన కూర్చొనకూడదు. విశ్వసనీయులతో కలిసి కూర్చొనుము. పిరికితనము చూపించకుము లేనిచో ప్రజలు కూడ పిరికితనం చూపిస్తారు. లభించిన శత్రువుల సామాగ్రిలో అవినీతికి పాల్పడకుము. లేనిచో లేమితనము దగ్గరై విజయము, సహాయము నిలిచిపోవును. నేను చాలా విషయములను ప్రస్తావించాను. వీటిలో కొన్ని క్రొత్త విషయములు కూడా వున్నాయి. కొన్ని విషయములు సైనికాధికారులకే కాకుండా పదవిదారులకు కూడ చాలా ముఖ్యమే. వాటిని పాటించినప్పుడే పనులలో శుభము కలుగును.

వారి కిలాఫత్ కాలములో ఇస్లామీయ ప్రభుత్వమును వివిధ రాష్ట్రములలో విభజించబడెను. వీరిలో వారు (రజి) నాయకులు, గవర్నర్లు నియమించబడిరి. ఒక జాతిలో సత్యమూర్తులు, పుణ్యవంతులు వున్నచో వారినే ఆ జాతికి గవర్నర్లుగా నియమించేవారు. ప్రాంతీయ పాలకులను నియమించేటప్పుడు మొదట ఇస్లాంను స్వీకరించిన వారిని దృష్టియందుంచుకొనేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇచ్చేవారు. ఎన్నడు తెగలు, కులములకు ప్రాధాన్యత ఇస్తూ నియమించలేదు. ఇదే కఠిన, గొప్ప ప్రమాణము వలన వారు (రజి) నియమించిన ప్రాంతీయ నాయకులు, పాలకులు ఎల్లప్పుడు ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ఇస్లాం, ముస్లిముల సేవలకు వినియోగించారు. ఈ ప్రస్తావన ఇంకా మున్ముందు కొనసాగును. ఇన్‌సాఅల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |